క్లుప్తంగా

ఓపెన్ స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తులు

త్రిపురారం : ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి, ఇంటర్మీడియేట్‌లో అడ్మిషన్లు పొందేందుకు ప్రభుత్వం ఈ నెల 29వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు చెన్నాయిపాలెం జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం, కోఆర్డీనేటర్ ఉమ్మడి సైదిరెడ్డి, సహయ కోఆర్డీనేటర్ మాలోతు దశరథ నాయక్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్ పొందాలనుకుంటే చెన్నాయిపాలెం ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాలకు 9849573645, 8555917912 ఫోన్ నంబర్‌లను సంప్రదించాలని తెలిపారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



సరిత, హెచ్‌ఎం

దేవరకొండ : మండలంలోని గొట్టిముక్కల ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోట సరిత జాతీయస్థాయి క్యారం పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 23న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించిన ఆలిండియా సర్వీసెస్ క్యారమ్స్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఫిబ్రవరి 17నుంచి 22వరకు మహారాష్ట్రలోని పూణేలో నిర్వహించనున్న జాతీయస్థాయి క్యారమ్స్ పోటీలకు తను తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాతృనాయక్, పీఆర్టీయూ టీఎస్ నాయకులు కొర్ర లోక్యానాయక్, దారం దామోదర్ అభినందించారు.

ఎస్పీ వెంకటేశ్వర్లు కుటుంబానికి పరామర్శ

హాలియా : అనుముల మండలంలోని పంగవానికుంట తండాకు చెందిన ఎస్పీ వెంకటేశ్వర్లు కుటుంబాన్ని శుక్రవారం మాజీ మంత్రి జానారెడ్డి పరామర్శించారు. వెంకటేశ్వర్లు కుమారుడు చంద్రతేజ ప్రథమ వర్ధంతి పంగవానికుంటతండాలో నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి బాధిత నివాసానికి వెళ్లి ఎస్పీ వెంకటేశ్వర్లు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జానారెడ్డి చంద్రతేజ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మిర్యాలగూడ అర్బన్ : గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం గుర్తించిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ పట్టణంలోని సబ్‌జైల్ రోడ్డు వద్ద గల విజయ క్రాకర్స్ షాపు దురుగా కాలువలో వ్యక్తి మృత దేహాన్ని గమనించిన స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

కొండమల్లేపల్లి : దేవరకొండ మండలంలోని పోలేపల్లి గ్రామంలోని వాగు వద్ద నుంచి కొండమల్లేపల్లికి అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామ్మూర్తి తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని ఎస్‌ఐ పేర్కొన్నారు.

ఇందిరమ్మ కాలనీలో సమస్యల తిష్ట

- డ్రెయినేజీ అస్తవ్యస్తం
- నడి వీధిలో విద్యుత్ స్తంభాలు
- ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు

మిర్యాలగూడ అర్బన్ : చింతపల్లి ఇందిరమ్మకాలనీలో సమస్యలు తిష్ట వేశాయి. దీంతో కాలనీ ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతూ వెళ్లదీస్తున్నారు. కాలనీలో సీసీ రోడ్లు లేకపోవడంతో మట్టిరోడ్లు దర్శనమిస్తున్నాయి. రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, కంపచెట్లు పెరిగి అడవిని తలపిస్తుందని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. దీనికి తోడు కాలనీలో ట్రాన్స్‌కో అధికారులు ఏర్పాటు చేసిన విద్యుత్ సరఫరా స్తంభాలు రోడ్లకు మధ్యలో పాతడంతో ప్రజలు రోడ్డుగుండా ప్రయాణించాలంటే జంకుతున్నారు. రాత్రి సమయంలో ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాదారులు విద్యుత్ స్తంబాలకు ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్నారని వాపోతున్నారు.

జాడలేని డ్రెయినేజీ వ్యవస్థ..

కాలనీలో మురుగునీరు సాఫీగా వెళ్లేందుకు డ్రెయినేజీలు నిర్మించకపోవడంతో రోడ్లపైనే మురుగు పారుతోంది. దీంతో కాలనీలో దుర్గంధం వెదజల్లుతుంది. ఒకవైపు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులకు దోమలు వృద్ధిచెంది కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయని వాపోతున్నారు. దోమల బెడద ఎక్కువ కావడంతో ఇటీవల కాలంలో విషజ్వరాలు సైతం వ్యాపించి రోగాల బారిన పడుతున్నారు. కనీసం దోమల నివారణకు ఫాగింగ్ కూడా చేయడంలేదని ఆ కాలనీ వాసులు చెబుతున్నారు. పట్టణానికి చివరగా ఉన్న కాలనీ కావడంతోనే తమ సమస్యలను పాలకులు కాని మున్సిపల్ అధికారులు కాని పట్టించుకోవడంలేదని ఆ కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



డ్రెయినేజీ లేకపోవడంతో ఖాళీ స్థలాల్లోకి చేరుతున్న మురుగు



రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్‌స్తంభం

అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు



“ మిర్యాలగూడ కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. కాలనీలో ముఖ్యంగా సీసీ రోడ్లతో పాటు డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలి. డ్రెయినేజీలు లేకపోవడంతో మురుగునీరు ఖాళీ స్థలాల్లో నిలిచి దుర్గంధం వస్తుంది. దోమలు కూడా ఎక్కువగా వస్తున్నాయి. దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయాలి. అంతేగాకుండా రోడ్ల మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను పక్కకు జరిపి ఏర్పాటు చేయాలి.

– తిరందాసు విష్ణు, ఇందిరమ్మకాలనీ

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

కొండమల్లేపల్లి : అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులు సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల గురించి అవగాహన కల్పించారు. నలగొండ జిల్లాలోని దేవరకొండ నియోజకవర్గం ప్రాంతానికి వారంలో రెండుసార్లు తను ప్రత్యేకంగా షెడ్యూల్ ఏర్పాటు చేసుకొని సందర్శిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు రూ.12వేలు ప్రభుత్వం ఇవ్వాలని నిర్ణయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, ఏఎస్‌పి మౌనిక, ఎంపీడీఓ బాలరాజు, మాజీ ఎంపీపీ రేఖ శ్రీధర్‌రెడ్డి, నాయకులు ఎంఏ.సిరాజ్‌ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, గ్రామ పంచాయతీ ఈఓ డాకునాయక్ పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ, ఆర్డీవో రమణారెడ్డి, ఎంపీడీఓ చంద్రమౌళి, తదితరులున్నారు.



పెద్దఅడిశర్లపల్లి : దుగ్యాల మోడల్ స్కూల్‌లో ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

పెద్దఅడిశర్లపల్లి : విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం పెద్దఅడిశర్లపల్లి మండలంలోని దుగ్యాల మోడల్ స్కూల్, వసతి గృహంలలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌తో కలిసి ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం మోడల్ స్కూల్ చుట్టూ జమ్ము ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు తీర్చేందుకుగాను రూ.60 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమణారెడ్డి, ఎంపీడీఓ చంద్రమౌళి, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

చింతపల్లి : గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండి సేవలందించాలని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని వింజమూరు పల్లె దవాఖానాను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సిబ్బంది వివరాలు ఓపీ వివరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు వైద్య సిబ్బంది మెరుగైన వైద్యసేవలను అందించాలన్నారు. ప్రభుత్వం ప్రజల కోసం అన్ని రకాల వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో ప్రతి పల్లెలో పల్లె దవాఖానాతో పాటు వైద్య సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు జిల్లా కేంద్రాలలో డివిజన్ కేంద్రాల్లో ఆరోగ్య కేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామాల్లో ఏఎన్‌ఎంలు ఎప్పటికప్పుడు పర్యటించి ప్రజలకు వైద్య సేవలను అందించాలని సూచించారు. పల్లె దవాఖానాల్లో వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలని లేనిఎడల శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట మండల వైద్యాధికారి శ్రీదేవి తోపాటు సిబ్బంది ఉన్నారు.



వింజమూరు పల్లె దవాఖానలో రిజిష్టర్ పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్

హాలియా మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి



మున్సిపల్ సమావేశంలో పాల్గొన్న చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు

హాలియా : హాలియా మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తనవంతుగా కృషి చేస్తానని కమిషనర్ రామదుర్గారెడ్డి అన్నారు. శుక్రవారం హాలియా పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ యడవెల్లి అనుపమానరేందర్‌రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. హాలియా పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ కాలువ వెంట దాతల సహకారంతో నిర్మించిన శివాలయం కొంతమంది ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉండి వారు స్వయంగా పూజలు నిర్వహిస్తూ ఆలయాన్ని స్వీకరిస్తున్న నేపద్యంలో ఆలయాన్ని ఎండోమెంట్ శాఖ ఆధీనంలోకి తీసుకోవాలని చైర్‌పర్సన్ యడవెల్లి అనుపమానరేందర్ రెడ్డితో పాటు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. అనంతరం సమావేశంలో పలు అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీగా ఏర్పడడం వల్ల కూలీలకు ఉపాధి హామీ పనులు లేకుండాపోయాయన్నారు.వారి పనికల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్లకు సన్మానం

దేవరకొండ : దేవరకొండ ఆర్టీసీ డిపోలో గురువారం డ్రైవర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ తల్లాడ రమేష్‌బాబు, ఏడీఎం పడాల సైదులు డ్రైవర్లకు గులాబీ పూలు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రమాదరహిత డ్రైవర్లు ఎం.కృష్ణారెడ్డి, వైవి రెడ్డిలను సత్కరించారు. అనంతరం డీఎం రమేశ్‌బాబు మాట్లాడుతూ డ్రైవర్ల ఆరోగ్య భద్రత విషయంలో సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. అనంతరం దేవరకొండ సీఐ నర్సింహులు మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లే కాకుండా ఇతర వాహనాలు నడిపే డ్రైవర్లు సైతం నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



డ్రైవర్లను సన్మానిస్తున్న డీఎం, సీఐ

ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలి

డిండి : మండల కేంద్రంతో మపాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని సంబంధితాధికారులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కాల్యలతండాలో నిర్వహించిన భేటి బచావో, భేటి పడావో అనే కార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి సాయిబాబా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 18ఏళ్లు నిండిన తర్వాతనే ఆడపిల్లలకు వివాహం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకన్న, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు రేణుకారెడ్డి, రమణ అంగన్‌వాడ టీచర్లు పాల్గొన్నారు.

హక్కులను వినియోగించుకోవాలి

ఆడపిల్లలు తమ హక్కును వినియోగించుకోవాలని దేవరకొండ అడిషనల్ ఎస్పీ మౌనిక సూచించారు. శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ నియోజకవర్గంలోని 208మంది కిశోర బాలికలతో దేవరకొండ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో గ్రామ్య స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ సుమలత, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చట్టరీత్యానేరం

పెద్దవూర : బాలికలకు 18, బాలురకు 21 ఏళ్లు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలని, బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, మండల ప్రత్యేక అధికారి ఎస్‌పీ రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన భేటీ బచావో.. భేటీ పడావో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పిల్లలను సాకలేమని చెబితే శిశుగృహకు అప్పగిస్తామని పేర్కొన్నారు. అనంతరం సంతకాల సేకరణలో భాగంగా సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరోజ పావని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకాయమ్మ, కార్యదర్శి విజయ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు ఎల్లమ్మ, వసుంధర, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూర : ఫ్లెక్సీపై సంతకం చేస్తున్న డీటీడీఓ రాజ్‌కుమార్

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో భేటి బచావో.. భేటి పడావో కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరాణి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికల విద్య, బాలికల భద్రత, బాల్య వివాహాలు తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి, టీచర్లు శోభ, మణెమ్మ, నారాయణమ్మ పాల్గొన్నారు.

త్రిపురారం : బాలికలు ఆత్మస్థైర్యంతో ఉండాలని అంగన్ వాడీ సూపర్ వైజర్ సైదాబేగం అన్నారు. శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా నిడమనూరు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అనుముల ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమాజంలో మంచి నడవడికను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, వహిద, పద్మజ, పద్మావతి, ఎస్‌ఓ జ్యోతి, ఎస్‌కే హసీనా, సుల్తానా, సంధ్యారాణి, సైదమ్మ, సుమలత, సశీల, నాగాలక్ష్మి, చంద్రకళ పాల్గొన్నారు.



డిండి : కాల్యతండాలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



అడవిదేవులపల్లి : ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

బాలికలు అన్నింట్లో ముందుండాలి

వేములపల్లి : బాలికల చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భేటీ బచావో– భేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బాల్య వివాహాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత వంటి వాటిపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రమేష్, ఉపాధ్యాయులు యాదమ్మ, శాంతాకుమారి, వాణిశ్రీ, నాగశ్రీ, అంగన్‌వాడి టీచర్లు జయమ్మ, శశికళ, పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని నందిపాడు జెడ్పీహెచ్‌ఎస్‌లోని పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం రాష్ట్రపతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ముడుంబై రామానుజాచార్యులు మొదటి వర్ధంతి సందర్భంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. రామానుజాచార్యుల సతీమణి, లయన్స్‌క్లబ్ సభ్యులు మంగతాయారు సమాకూర్చిన స్టడీ మెటీరియల్స్‌ను, స్టేషనరీని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం దోసపాటి గణేష్, లయన్ మామిళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉర్దూ మీడియం జెడ్పీహెచ్‌ఎస్‌లో..

మిర్యాలగూడ : పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో పట్టణంలోని ఉర్దూ మీడియం జెడ్పీహెచ్‌ఎస్‌లో పదోతరగతి చదివే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను శుక్రవారం ఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి ఫారుఖ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ఇన్‌చార్జి అలీం, ముర్తుజా తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్ : స్టడీ మెటీరియల్ అందజేస్తున్న జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

పెద్దఅడిశర్లపల్లి : దేవరకొండ నియోజకవర్గంలోని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. శుక్రవారం పెద్దఅడిశర్లపల్లి మండలంలోని పెద్దగట్టు, యల్లాపురం గ్రామాల్లో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిరాజ్‌ఖాన్, గోవర్ధన్‌రెడ్డి, ఎల్లయ్య, సతీష్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

బడుల బలోపేతానికి దాతలు చేయూతనందించాలి



దాతలను సన్మానిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

పెద్దవూర : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకువచ్చి తమవంతు చేయూతను అందించాలని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మపల్లి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పూల్యాతండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తండాకు చెందిన రమావత్ సీతారాంనాయక్ తన తండ్రి పూల్యానాయక్ జ్ఞాపకార్థం సమకూర్చిన క్రీడా దుస్తులను శుక్రవారం మండల విద్యాధికారి తరి రాములుతో కలిసి పంపిణీ మాట్లాడారు. అనంతరం దాతలను ఆయన శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎం.చంద్రశేఖర్, ఉపాధ్యాయులు కుమార్, లక్ష్మీ, నాయకులు నాగిరెడ్డి, శ్రీనునాయక్, కమిలినాయక్, చంద్రశేఖర్, రాములు, సేవా, సక్రాం, మోతారాం తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్, పాలిటెక్నిక్ కళాశాలల క్రీడలు



ఖోఖో ప్రథమ బహుమతి అందుకుంటున్న నాగార్జునసాగర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు

నాగార్జునసాగర్: ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంటర్, పాలిటెక్నిక్ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులకు రెండు రోజులుగా సాగర్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన క్రీడలు శుక్రవారం ముగిసాయి. ఈ పోటీల్లో ఓవరాల్ చాంపియన్లుగా బాలుర కోదాడ అనురాగ్ కళాశాల చాంపియన్‌గా నిలువగా బాలికలలో సూర్యాపేట ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థులు చాంపియన్‌షిప్ సాధించారు. సాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఖో ఖోలో మొదటి బహుమతి సాధించారు. ముగింపు కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అన్నపూర్ణ సివిల్ కంట్రాక్టర్ నవీన్‌కుమార్‌లు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐలయ్య, కన్వీనర్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నిరంజన్, పీడీ వెంకటయ్య పాల్గొన్నారు.

సాంస్కృతిక కళా కేంద్రం కార్యవర్గం ఎన్నిక

మిర్యాలగూడ : సాంస్కృతిక కళా కేంద్రం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం పట్టణంలోని వినాయక్‌నగర్ వరసిద్ధి వినాయక దేవాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ వి.జానకి రామశర్మ, కళాకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ల రామచంద్రరావు తెలిపారు. అధ్యక్షుడిగా పరిమి రామవతారం, ఉపాధ్యక్షులుగా సీహెచ్.లక్ష్మయ్య, దుర్గి శ్రీనివాస్‌శర్మ, పులి విజయ, ప్రధాన కార్యదర్శిగా పులి కృష్ణమూర్తి శర్మ, సహాయ కార్యదర్శులుగా వేణుగోపాలశర్మ, ప్రతాప్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పుల్లాభట్ల వెంకటలక్ష్మీనారాయణశర్మ, ప్రచార కార్యదర్శిగా ఎం.ఉపేందర్, కోశాధికారిగా పయ్యావుల శ్రీనివాస్‌రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

గణతంత్ర వేడుకలకు బీసీ గురుకుల విద్యార్థులు

నాగార్జునసాగర్ : హైదరాబాద్‌లో గణతంత్ర వేడుకల సందర్భంగా నిర్వహించే పరేడ్‌కు సాగర్ బీసీ గురుకుల విద్యాలయం ఎన్‌సీసీ విద్యార్థులు ముగ్గురు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో ఎమ్.స్వామి, కె.శరత్ చంద్ర,ఎన్. నవీన్‌లు ఉన్నట్లుగా ఆ విద్యాలయం ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు.



ఎంపికైన బీసీ గురుకుల విద్యార్థులు

ముగిసిన గ్రామ, వార్డు సభలు



చింతపల్లి : వాగ్వాదం చేసుకుంటున్న కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు



వేములపల్లి : మొల్కపట్నం గ్రామ సభలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

డిండి: మండల పరిధిలోని కందుకూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది. అర్హుల జాబితాలో చాలా వరకు అనర్హుల పేర్లు ఉండటం ఏమిటని పలువురు గ్రామపస్తులు సభకు హాజరైన అధికారులను ప్రశ్నించారు. దీంతో గ్రామ సభలో ప్రవేశ పెట్టినదే తుది జాబితా కాదని, కేవలం అర్హులు, అనర్హులను గుర్తించేందుకు మాత్రమే గ్రామసభలు కొసాగుతున్నాయని నిజమైన లబ్ధిరులకు మాత్రమే సంక్షేమ పథకాలు అందుతాయని టీం లీడర్ ఆర్ఐ. నరసింహ ప్రజలకు నచ్చ చెప్పటంతో సమస్య సర్దు మనిగి ఆ తర్వాత గ్రామ సభ యథావిధిగా కొనసాగింది.

చింతపల్లిలో సభలో గందరగోళం

చింతపల్లి : మండల కేంద్రంలోని గ్రామసభ శుక్రవారం రసాభాసాగా కొనసాగింది. గ్రామంలో అర్హులకు కాకుండా అనర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేశారని ఆరోపిస్తూ బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు అధికారులను నిలదీస్తుండగా కాంగ్రెస్ నాయకులు కలగజేసుకొని ఇరువర్గాల మధ్య వాగ్వాదం చేసుకున్నారు. గ్రామంలోని ప్రభుత్వ ఉద్యోగులకు రేషన్ కార్డులు కేటాయించారని ప్రతిపక్ష నాయకులు ఆరోపించారు స్థానిక ఎస్‌ఐ యాదయ్య విషయం తెలుసుకొని ఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలను చేరగొట్టారు. అనంతరం గ్రామసభను కొనసాగించారు.

పెద్దవూర: ప్రభుత్వ పథకాలపై శుక్రవారం పెద్దవూర మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ రసాభాసాగా జరిగింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అర్హులకు కాకుండా అనర్హులను ఎలా ఎంపిక చేస్తారని గ్రామస్తులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో గ్రామసభ కొద్దిసేపు రసాభాసాగా మారింది. పోలీసులు ఆందోళన చేస్తున్న ప్రజలను అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ల్దార్ సరోజ పావని, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నందికొండలో 615 దరకాస్తులు

నాగార్జునసాగర్ : ప్రజాపాలన వార్డు సభలలో నందికొండలోని 12 వార్డులలో నాలుగు రోజులుగా ప్రజల నుంచి 615 దరఖాస్తులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్ల కోసం 172 దరఖాస్తులు రాగా కొత్త రేషన్‌కార్డు కోసం 158 దరఖాస్తులు వచ్చాయి. షన్ కార్డులలో యూనిట్ యాడింగ్ కోసం మరో 287 దరకాస్తులు వచ్చినట్లు మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు.

వేములపల్లి : మండలంలోని మొల్కపట్నం గ్రామంలో గ్రామసభలో అర్హుల జాబితాను చదివి వినిపిస్తుండగా జోక్యం చేసుకున్న బీఆర్‌ఎస్, సీపీఎం నాయకులు నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను నిలదీయడంతో కాంగ్రెస్ నాయకులు జోక్యం చేసుకోని ప్రతివాదనకు పూనుకోగా గ్రామసభ రసాభసాగా సాగింది. దీంతో ఎస్‌ఐ వెంకటేశ్వర్లు కలుగజేసుకొని సర్దిచెప్పారు. అదేవిధంగా మండలంలోని కామేపల్లి, తిమ్మారెడ్డిగూడెం గ్రామాల్లో సైతం గ్రామసభ నిర్వహించగా అర్హులను ప్రకటించాలని ఆందోళన చేశారు.

చంద్రన్న ఆశయ సాధనకు కృషిచేయాలి

దేవరకొండ : దేవరకొండ మాజీ సర్పంచ్, కార్మిక నాయకుడు హన్మంతు చంద్రన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చంద్రన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు హన్మంతు వెంకటేష్‌గౌడ్, వడ్త్య రమేష్‌నాయక్ అన్నారు. గురువారం హన్మంతు చంద్రన్న 20వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పున్న వెంకటేశ్వర్లు, హన్మంతు శ్రీనివాస్‌గౌడ్, వశ్యానాయక్, నల్లగాసు జాన్‌యాదవ్, గెల్వయ్య, ఎన్ ఎన్ చారి, అంకూరి దేవయ్య, శ్రీధర్‌గౌడ్, సైదులు, ప్రదీప్, రాఘవేందర్‌గౌడ్, బెజవాడ శేఖర్, వేణుధర్‌రెడ్డి పాల్గొన్నారు.

లయన్స్ కంటి ఆస్పత్రి నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన నూతన పాలకవర్గ సభ్యులు

మిర్యాలగూడ అర్బన్ : టీవీకె రంగాచార్యులు రంగనాయకమ్మ లయన్స్ కంటి ఆస్పత్రి నూతన కార్యవర్గాన్ని శుక్రవారం పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆస్పత్రిలో ఎన్నుకున్నారు. కొల్లి ప్రభాకర్‌రావు, డాక్టర్ శరత్ బాబు చైర్మన్, వైస్‌చైర్మన్లు నేటి వరకు కొనసాగారు. వారు అనారోగ్య కారణంగా వారి పదవులకు రాజీనామా చేడంతో వారి స్థానంలో ట్రస్ట్ చైర్మన్‌గా మొక్కపాటి వెంకటేశ్వర్‌రావు, వైస్ చైర్మన్‌గా మంచుకొండ నరసింహ, కార్యదర్శిగా పాశం రవీందర్ రెడ్డి, ట్రెజరీగా డాక్టర్ జాడీ రాజులను ఎన్నుకున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.